గంజాయితో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - సాలూరురూరల్

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి 5కిలోల 600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు సిఐ బి.అప్పలనాయుడు తెలిపారు. పట్టణంలోని పాత బిఎస్ఎన్ఎల్ కార్యాలయం రోడ్డులో మంగళవారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారన్న సమాచారం రాగా, అక్కడకు పోలీసులు చేరుకొని వీరిని పట్టుకొని విచారించగా వారి ఒకరు తెలంగాణ, ఇంకొకరు ఒడిశా చెందిన వారుగా తేలింది. అనంతరం వీరి బ్యాగులను తనిఖీ చేయగా 5.6 కేజీల గంజాయి ఉన్నట్టు తెలిపారు. దీంతో వీరిపై కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. వీరిని రిమాండ్ కు తరలించామన్నారు. గంజాయిని మల్కనగిరి ప్రాంతంలో కొని తాను పనిచేస్తున్న తెలంగాణకు తరలిస్తుండగా పట్టుబడ్డాడని తెలిపారు.

అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులా?

వికలాంగుల పింఛన్ల ఏరివేతపై అనుమానాలు
ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి - సాలూరురూరల్

వికలాంగులపై కూటమి ప్రభుత్వం కక్షగట్టిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్ల నుంచి వికలాంగ పింఛను పొందుతున్నప్పటికీ అనర్హులుగా గుర్తించి వికలాంగ శాతం తక్కువగా ఉందని సాకు చూపి తొలగిస్తోంది. మరోమారు వికలాంగత్వాన్ని నిరూపించుకోకపోతే రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో వికలాంగులు అధికారులు, ప్రజాప్రతినిధులు వైద్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అనర్హులను అర్హులుగా గుర్తించి వికలాంగుల పెన్షన్లు మంజూరు చేశారని కూటమి ప్రభుత్వం భావించి వికలాంగుల పెన్షన్ ఏరివేతకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా వికలాంగుల పెన్షన్ల వెరిఫికేషన్ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం పింఛన్ల సొమ్ము పెంచినట్లే పెంచి, పర్సంటేజీల సాకుతో తొలగిస్తోంది. వికలాంగులంతా మరోసారి వైద్యుల వద్దకు వెళ్లి సదరం ధ్రువీకరణ చేయించుకోవాలని షరతు పెట్టింది. వికలాంగత్వం ఎంతుందో వైద్యులతో ధ్రువీకరించి పర్సంటేజీతో సర్టిఫికెట్‌ను తీసుకురావాలని కొత్త నిబంధనను పెట్టింది. దీంతో గత కొన్నేళ్లుగా పింఛను తీసుకుంటున్న వికలాంగులు ఒక్కసారిగా సదరం సర్టిఫికెట్ల కోసం సచివాలయాలు, ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే వికలాంగులకు వైకల్య శాతం తగ్గిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. వైకల్య శాతం 40 కంటే తగ్గిందనే సాకుతో చాలామంది పింఛన్లను తొలగిస్తున్నారు. దీంతో వికలాంగులు లబోదిబోమంటున్నారు. ఏం చేయాలో తెలియక సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

మండలంలోని మావుడికి చెందిన కొరజంగి సత్యవేణి (వికలాంగురాలు అభిలాషి తల్లి) తన కుమార్తె పింఛనను తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో ఆవేదన వ్యక్తం చేస్తోంది. తన కుమార్తె పుట్టకతోనే రెండు కాళ్ళు, చేతులు పనిచేయక అవిటి తనం బాధపడుతోందన్నారు. ఇటీవల తన భర్త కూడా అనారోగ్యంతో మరణించడంతో అభిలాషిను చూసుకొని బతుకుతున్నాన్నారు. వికలాంగత్వం ఉన్న పిల్లలకు పెన్షన్లను మంజూరు చేయడంతో 2013లో విజయనగరం ప్రభుత్వా సుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ ముగ్గురు వైద్యులు 90 శాతం సదరం సర్టిఫికేటు మంజూరు చేసి ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ప్రతినెలా పింఛను వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచారు. దీంతో నా కుటుంబాన్ని, కుమార్తెను శుభ్రంగా పోషించుకుంటున్నానని తెలిపారు. అయితే హఠాత్తుగా ప్రభుత్వం మళ్లీ వికలాంగత్వ సర్టిఫికేటును రీవెరిఫికేషన్ చేసుకోమని నోటీసులు అందించారని, దీంతో దిక్కుతోచక రాజకీయ నాయకుల వద్దకు, అధికారుల వద్దకు తిరుగుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మా అమ్మాయికి 85 శాతంతో మళ్లీ సర్టిఫికేట్ ఇచ్చారని ఐదు శాతం వికలాంగత్వం తగ్గిపోవడంతో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రూ.6వేలు పింఛను వస్తుందని సచివాలయ సిబ్బంది చెప్పడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో పడ్డానన్నారు. అప్పుడు 90 శాతం ఉన్న వికలాంగత్వం ఇప్పుడు ఎలా తగ్గిందని,ప్రభుత్వం మాలాంటివారిపై దయవుంచి మొదట్లో ఇచ్చినట్టుగానే ఇప్పుడు కూడా పింఛను రూ.15 వేలు ఇచ్చేలా సహాయం చేయాలని వేడుకున్నారు.

మంచానికి పరిమితమైన అభిలాషి

ఇదే విషయమై ఎంపిడిఒ పైడితల్లిని ప్రశ్నించగా గతంలో ఈ అమ్మాయికి 90 శాతంతో సదరన్ సర్టిఫికేట్ ఉండేదని రీ వెరిఫికేషన్‌లో 85 శాతంతో సదరం సర్టిఫికేట్ మంజూరు చేశారని తెలిపారు. ఏది ఏమైనా పూర్తిగా మంచానికే పరిమితమై నిరాశ్రులైన ఎటువంటి ఆదాయం లేని, ప్రభుత్వం అందజేసే సహాయంతోనే జీవితాన్ని నెట్టుకొస్తున్న ఇటువంటి కుటుంబాలకు చెందిన వికలాంగులకు సంపూర్ణమైన న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని ఎవరు కూడా అధైర్యపడొద్దని తెలిపారు.

వైద్యాధికారులు గతంలో ఇచ్చిన పత్రాలు చెల్లవట!

2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో రూ.200 పింఛన్ తీసుకున్న వికలాంగులు అప్పుడు అర్హత సాధించి, ఇప్పుడు అర్హత లేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఇప్పుడు వైకల్యం తగ్గిందని ధ్రువీకరిస్తున్న ఈ డాక్టర్లది తప్పా, లేకపోతే అప్పుడు తనిఖీలు చేసింది వైద్యులే తప్పా అన్నది అంతుచిక్కని ప్రశ్న. ఏదేమైనా గత కొన్నేళ్ల నుంచి పింఛన్లు తీసుకుంటున్న వికలాంగులు ఇప్పుడు ఒక్కసారిగా అనర్హులు ఎలా అయ్యారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆదేశాలివ్వడంతో వారంతా సర్టిఫికెట్ల కోసం వైద్యులను వికలాంగులంతా సదరం సర్టిఫికెట్లు చేయించుకోవాలని ప్రభుత్వం ఆశ్రయించారు. చాలాచోట్ల వైద్యులు వికలాంగుల పట్ల దురుసుగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

విస్తారంగా వర్షాలు

ప్రజాశక్తి - కురుపాం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో విస్తారణంగా వర్షాలు కురిశాయి. జిల్లాలో సోవారం నుంచి మంగళవారం ఉదయం వరకు 309.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అధికంగా పాలకొండ మండలంలో 41.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోందైంది. అలాగే మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఏకధాటిగా వర్షం కురిసింది. గత కొద్ది రోజులు క్రితం రెండు రోజులు తుఫాను పెట్టినప్పటికీ మళ్లీ ఎండలు తీవ్రంగా కాశాయి. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా వర్షంతో కొంత ఉపశమనం కలగగా, మరోవైపు ఇప్పటికే ఉడిసిన ఉబాలకు, ఆరుతడి పంటలకు ఎంతగానో ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సీతంపేట : ఏజెన్సీలో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురవడంతో గెడ్డలు, వాగలు సెలయేర్లు పొంగి పొర్లుతున్నాయి. దీంతో గెడ్డ పక్కనున్న పొలాలు ముమ్మరంగా దమ్ములు అవుతున్నాయి. ఉడుపులు కూడా మొదలయ్యాయి. అయితే ఏజెన్సీలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురిసినప్పటికీ వర్షపాతం నమోదు తక్కువయ్యింది. దీంతో ఎక్కడ వరి నాట్లు పూర్తిస్థాయిలో వేయలేదు. అయితే ఈ వర్షాలకు నాట్లు పూర్తయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇదిలా ఉండగా చిన్న బగ్గ సమీపంలో ఉన్న గెడ్డ వంతెన గండి కొట్టేంది. దీంతో నీరు వృథా పోతుంది. ఇప్పటికే ఏజెన్సీలో నీరు శాతం తక్కువగా ఉంది. కావున ఈ వంతెనకు ఏర్పడిన గండిని పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

కురుపాంలో కురుస్తున్న వర్షం

సమస్యల పరిష్కారానికి గ్రీన్ అంబాసిడర్ల ధర్నా

ప్రజాశక్తి - బలిజిపేట

ఇచ్చిన జీతం రూ .6 వేలు, ఆది కూడా నెలల తరబడి ఇవ్వకపోతే భార్యా పిల్లలతో ఎలా బతికేదనీ గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం వారు స్థానిక ఎంపిడిఒకు, డిప్యూటీ ఎంపిడిఒలకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు పృధ్వీ, రాము, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, మాట్లాడుతూ ఉదయాన్నే నాలుగు గంటల నుంచి గ్రామంలో చెత్త బల్లుతో చెత్త సేకరణ చేస్తున్నామని, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చినప్పుడు గ్రామాల్లో బ్లీచింగ్ చల్లుతున్నామని, దోమల మందు పిచికారి చేస్తూ, సున్నం బోర్డర్లు వేస్తున్న, తడి చెత్త పొడి చెత్త దుర్గంధం వేద జల్లినా పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు సకాలంలో వేతనాలు ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రక్షణ పరికరాలైన మాస్కులు, గ్లౌజులు, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు, ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయం అన్నారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తున్న కార్మికులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇస్తున్న జీతం ప్రతినెలా చెల్లించాలని కోరారు. జూన్‌లో ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లు, గార్డులకు హెల్త్ అలవెన్స్ ఆక్యుబేషనల్ హెల్త్ అలవెన్స్ రూ.4వేలు 2025 జూన్ నుంచి అమలు చేయమని ఆదేశాలను వెంటనే అమలు చేయాలని, గ్రీన్ అంబాసిడర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫకీరు, మరియమ్మ, కుమార్, ప్రకాష్, కపారావు, చంటి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు

అధికారులతో సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్ వైశాలి, ఎఎస్‌పి అంకిత సురానా

వినాయక మండపాలకు అనుమతులు తీసుకోవాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

వినాయక మండపాల నిర్వాహకులు ముందస్తు అనుమతులు తీసుకోవాలని సబ్ కలెక్టర్ డా.ఆర్ వైశాలి అన్నారు. వినాయక చవితి పండగ నిర్వహణ, పర్యవేక్షణపై సంబంధిత అధికారులతో సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఎఎస్‌పి అంకితా సురానా తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండపాలు రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేయరాదని,డి జె సౌండ్ ఉండరాదని స్పష్టం చేశారు. మండపాల్లో విద్యుత్ సరఫరాలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న కారణంగా మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యుత్ షాక్‌కు గురికావడం వంటి సంఘటనలు తలెత్తరాదని ఆమె స్పష్టం చేశారు. నిమజ్జనం సమయంలోనూ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. గ్రామాల్లో పండగలో పాటించాల్సిన అంశాలను దండోరా వేయించాలని ఆమె ఆదేశించారు. సంబంధిత శాఖలు ప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరీసా జయంతి

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని మంగళవారం మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నడుకూరు, బొడ్లపాడు, తెట్టంగి గ్రామాల్లో జనసేన నాయకులు జనసేన జానీ, ఎం.పుండరీకం, జి.నరేంద్ర మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్థలాలు గుర్తించి గ్రౌండింగ్ చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లాలో పరిపాలన ఆమోదం పొందని పంచాయతీ భవనాలకు ప్రభుత్వ స్థలాలను గుర్తించి తక్షణమే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పంచాయతీ రాజ్ సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్లను ఆదేశించారు. మంగళవారం ఆయన ఛాంబరు నుంచి పంచాయతీ భవన నిర్మాణాలు, ఆది కర్మయోగి శిక్షణ కార్యక్రమాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాకు 80 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు కాగా, 68 భవనాలకు పరిపాలన ఆమోదం మంజూరు చేశామన్నారు. మిగిలిన 12 భవనాలకు మంజూరు ఉత్తర్వులు పొందకపోవడం పట్ల కలెక్టర్ ఆరా తీశారు. మంగళవారం లోగా స్థలాలను గుర్తించి పరిపాలన ఆమోదం పొందాలని స్పష్టం చేశారు. వీటితో పాటు కొత్తగా మరో ఆరు భవనాలు మంజూరయ్యాయని, వాటిలో సీతంపేటలో నాలుగు, పార్వతీపురం, సాలూరులలో రెండు భవనాలు ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పంచాయతీ భవనానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షలు, ఉపాధిహామీ కాంపొనెంట్ కింద రూ. 7 లక్షలు వెరసి రూ.32 లక్షలతో భవనాలు పూర్తి చేయాలన్నారు. ఇదివరకు ప్రారంభమై పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయడం, పూర్తయిన భవనాలను స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. కొత్త పంచాయతీ భవనాల కోసం ఎఇఇలు సంబంధిత ఎంపిడిఒ, తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. పంచాయతీ రాజ్ ఎఇఇలు అందుబాటులో ఉన్న నిధులతో పంచాయతీ భవనాలకు రహదారి సౌకర్యాన్ని కల్పించుకోవాలని తెలిపారు. సమాజ భాగస్వామ్యంతో గిరిజన గ్రామాల్లో సాధికారిత సాధించడానికి ఆది కర్మయోగి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమం ద్వారా గిరిజన గ్రామాల్లో పాలన, సేవా కార్యక్రమాలు ప్రజలకు చేరువకానున్నట్లు చెప్పారు. ఇందుకోసం శిక్షణ ముఖ్యమని, ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఒకరు, జిల్లా స్థాయిలో ఆది కర్మయోగులుగా ఏడుగురు శిక్షణ పొందినట్లు తెలిపారు. జిల్లాలోని 12 మండలాల నుంచి 60 మంది బ్లాక్ స్థాయి కర్మయోగులను మండలానికి 5 మంది చొప్పున ఎంపిక చేస్తామన్నారు. వీరంతా శిక్షణ పొందేందుకు తగిన వేదికను ఎంపిక చేసుకొని ఈనెల 28,29 మరియు సెప్టెంబర్ 2,3 తేదీల్లో సూచించిన మండలాల్లో నిర్వహించుకోవాలని అన్నారు. సమావేశంలో డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఐటిడిఎ ఎపిఒ ఎ.మురళీకృష్ణ, ఎంపిడిఒలు, పంచాయతీ రాజ్ ఇంజినీర్లు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ ప్రసాద్

త్వరగా పిహెచ్‌సిలను సిద్ధం చేయండి

ఎపిఎంఎస్ఐడిసి ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం పీహెచ్‌సిల ప్రగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆసుపత్రుల్లో పడకల కొరత, మౌలిక వసతుల కల్పన, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని గతంలో ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అయినప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. అత్యవసరమైన పనులను చేపట్టేందుకు సిఎస్ఆర్ కింద ప్రతిపాదనలు పంపితే, వాటికి అనుమతులు మంజూరు చేస్తామన్నారు. సాలూరు, భద్రగిరి, కురుపాం, సీతంపేట ప్రాంతాల్లో పిహెచ్‌సిలను ఆగస్టు మాసాంతానికి అప్పగించాల్సి ఉన్నప్పటికీ, ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నేటి నుంచి ప్రతి రోజూ ప్రగతి వుండాలని, పురోగతి ఫోటోలతో తమకు నివేదిక అందజేయాలని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని, సిద్ధమైన వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.నాగభూషణరావు, ఎపిఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డి రవీంద్రనాథ్

అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ రవీంద్రనాథ్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజుతో పాటు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కమిషనర్ ఛాంబర్‌లో రెవెన్యూ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పరిపాలన, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, అధికారులు, సమన్వయంతో పనిచేసి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, వర్షాలు కురుస్తున్నామని వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, అలాగే మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన ఇంటి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, పట్టణ ప్రజలకు శుద్ధజలాల సరఫరా చేయాలని రీజనల్ డైరెక్టర్ మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ జి.శ్రీనివాస్‌రాజుతో పాటు సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

మిషన్ వాత్సల్యపై శిక్షణ

సీతానగరం : బాలల పరిరక్షణ బాల్యవివాహాలు నిరోధించడానికి మిషన్ వాత్సల్య పనిచేస్తుందని ఎంపిడిఒఎం ఎల్ ఎన్ ప్రసాద్ సూచించారు. మంగళవారం బలిజిపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులకు, మహిళా పోలీసులకు,. ఐసిడిఎస్ సూపర్వైజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిరక్షణ బాల్యవివాహాల నిరోధకం. లైంగిక దాడులు. అత్యాచారాలు తదితర అకృత్యాల నుండి రక్షణ కవచల్ల కాపాడేందుకు మహిళ రక్షణ చట్టాలు ఉన్నాయని తెలుపుతూ ఆయా ప్రతినిధులు ఒక్కరు ఒక్క అంశాలపై శిక్షణ ఇచ్చారు

ప్రకటనలే తప్ప.. అందని ఎరువు : సిపిఎం

తక్షణమే యూరియా, డిఎపి పంపిణీ చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - సీతానగరం

జిల్లాలో యూరియా అందక రైతులు ఆందోళన చేయాల్సిన పరిస్థితి వస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో యూరియా కొరత ఉన్నా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేస్తున్నట్టు ప్రకటనలే తప్ప ఏ ఒక్క రైతుకు యూరియా అందడం లేదని విమర్శించారు. ఇటీవల కాలంలో బలిజిపేట మండలంలో ఎరువులు అందక రైతులు ఆందోళన చేశారన్నారు. మొన్న సాలూరు మండలం, నిన్న సీతానగరం మండలంలో రైతులకు తగ్గట్టు యూరియా సరఫరా లేక ఆందోళనకు సిద్ధమయ్యారన్నారు. జిల్లాలో ఎరువుల కొరత వెంటాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వంటల సాగుకు, దిగుబడికి అవసరమైన ఎరువులు దొరుకుతాయో లేదోనన్న ఆందోళనలో జిల్లా రైతాంగం ఉందన్నారు. ముమ్మరంగా వర్షాలు పడుతుండడంతో వరి నాట్లు వేగవంతమయ్యాయి. మరోవైపు మొక్కజొన్న, పత్తి పంటల ఎదుగుదల, దిగుబడులకు ఇదే సమయంలో యూరియా, డిఎపి ఎరువుల అవసరం ఉందన్నారు. ఈ మూడు పంటల సాగు జిల్లాలో అధికంగా ఉందని, సరిపడే స్థాయిలో ఎరువుల పంపిణీ చేయడం లేదని అన్నారు.మండలంలో సుమారు 1200 మెట్రిక్ టన్నులు యూరియా అవసరమైతే ఇప్పటివరకు వచ్చింది సుమారు 600 మెట్రిక్ టన్నులు మాత్రమేనని తెలిపారు. రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేసే వరకు ఆందోళనలు ఉధృతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులు చేసే ఆందోళనకు సిపిఎం మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, మండల కమిటీ నాయకులు గవర వెంకటరమణ పాల్గొన్నారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి వేణు

మడ్డువలస గేట్లు ఎత్తివేత

3600 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి-వంగర

మండలంలోని గొర్లె శ్రీరాములనాయుడు మడ్డువలస ప్రాజెక్టు రెండు ప్రధాన గేట్లు ఎత్తి మంగళవారం 3600 క్యూసెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచిపెట్టినట్లు ప్రాజెక్టు ఎఇ కె. నితిన్ కుమార్ తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో ఎగువున కురుస్తున్న వర్షాలు కారణంగా సువర్ణముఖి, వేగావతి నదుల నుండి 2068 క్యూ సెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి లెవెల్ నీటిమట్టం 65 మీటర్లు కాగా ప్రస్తుతం 64.49 లెవెల్ నీటిమట్టం ఉందని తెలిపారు. కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని ప్రస్తుతం నిలుపుదల చేశామన్నారు.

గేట్లు ఎత్తివేయడంతో దిగువకు పోతున్ననీరు

అంతర్‌రాష్ట్ర రహదారి సమీపాన ఏనుగుల గుంపు

భయాందోళనలో సమీప గ్రామ ప్రజలు

ప్రజాశక్తి -కొమరాడ

గత ఆరు నెలలుగా జియ్యమ్మవలస మండలంలో సంచరించిన ఏనుగుల గుంపు వారం రోజుల క్రితం కొమరాడ మండలంలోనికి ప్రవేశించాయి. అప్పటి నుంచి ఏనుగుల గుంపు సంచారంతో ఒకవైపు పంటలు నష్టపోతుంటే, పొలం పనులు చేసుకునేందుకు కూడా ప్రజలు రైతులు తీవ్రభయాందోళన చెందుతున్నారు. కొన్ని సమయాల్లో రోడ్డును దాటుకుంటూ ఏనుగులు సంచారించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం కోటిపాం పాత గేటు అంతరాష్ట్ర రహదారి సమీపంలో ఏనుగులు సంచరిస్తున్నాయి. దీంతో రాత్రి సమయంలో ప్రయాణాలు చేస్తున్న ప్రజలు అంతర్రాష్ట్ర రహదారి సమీపంలో ఏనుగులు గుంపు సంచరించడంతో ఏ క్షణం వచ్చి దాడి చేస్తాయన్న భయంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. మరో వైపు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో ముమ్మరంగా పంట పొలాల్లో పనులు చేసుకుంటున్న రైతులు ఏనుగులు గుంపు సంచారంతో తీవ్రభయాందోళన చెందుతున్నారు. కోటిపాం గ్రామ సమీపంలో ఏనుగుల గుంపు సంచరించడంతో గ్రామస్తులు ఏ క్షణం గ్రామంలోకి ఏనుగులు వచ్చేస్తాయానన్న భయాందోళనలో ఉన్నారు. ఏనుగులను అటవీ ప్రాంతాలకు తరలించి ప్రజలను రక్షించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏనుగులు ఎటువైపు వెళ్తే అటువైపు అటవీశాఖ అధికారులు తిరగడం తప్ప కనీసం ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోటిపాం పరిసరాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు ప్రజలు బయటికి రావద్దు.. డీఎఫ్ఓ

కోటిపాం పరిసర ప్రాంతాల ప్రజలు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు బయటకు రావద్దని జిల్లా అటవీశాఖ అధికారి జి.ప్రసూన అన్నారు. ఏనుగులు గుంపు సంచారంపై మంగళవారం అటవీశాఖ విడుదల చేసింది. ఏనుగుల గుంపు గ్రామ సమీపంలో అంతర్రాష్ట్ర రహదారిని ఆనుకొని సంచరిస్తున్నట్లు ఆమె తెలిపారు. కావున గ్రామ ప్రజలు ఎవరు సమీప పంట పొలాల్లోనికి రహదారిపై రాకూడదని సూచించారు.

కొనుగోదారులతో కిటకిటలాడుతున్న మార్కెట్

మార్కెట్ కళకళ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

వినాయక చవితి పూజలకు కావాల్సిన పూజా సామాగ్రి, పండ్లు, కిరాణా సామాగ్రి కొనుగోలు చేసేందుకు మంగళవారం జిల్లా కేంద్రానికి చుట్టుపక్క మండలాలలో ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దీంతో పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మార్కెట్ రద్దీగా దర్శనమిచ్చింది. పట్టణంలో సారికి వీధి జంక్షన్ నుండి పాత బస్టాండ్ వరకు ఉన్న ప్రధాన రహదారి పొడవునా, వినాయక ప్రతిమలు, పూజా సామాగ్రి, పండ్లు, అలంకరణ సామగ్రి అమ్మకాలు కొనుగోలుతో కిటకిటలాడింది. పట్టణ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఒక్కసారిగా ఎక్కువ సంఖ్యలో స్థానిక ప్రజలు చేరుకోవడంతో పాటు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, చిరు వ్యాపారులు పూజా సామాగ్రి ధరలను అమాంతంగా పెంచడంతో, చేసేదిలేక స్థ ప్రజలు అధిక రేట్లకు పూజా సామాగ్రిని కొనుగోలు చేశారు.

ఎస్ డబ్ల్యూపి కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని కాశీపేట ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలు పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఒ కెకె వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి,పొడి చెత్తను వేరుచేసి వర్మీకంపోస్టులను తయారుచేసి సేంద్రియ ఎరువుకు ఉపయోగపడుతుందని దీనిని ద్వారా ద్వారా ఆర్థిక వనరులు పంచాయతీ సేకరించుకోవాలని అన్నారు. అలాగే మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు యాప్‌ను వినియోగించి ఎస్‌డబ్ల్యూబిసి కేంద్రాలను యాప్‌ల ద్వారా ప్రతిరోజు నమోదు చేయాలన్నారు సీజనల్ కావడంతో గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రోహిణి, సంతోష్ కుమార్, క్రాస్ మిత్రులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌కు వెళ్లే మార్గంలో ఏర్పడ్డ పెద్దపెద్ద గొయ్యిలు

నారాయణ స్కూల్ రహదారి గోతులమయం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

బెలగాం శివారులో నారాయణ స్కూల్‌కు వెళ్లే మార్గం అడుగుకో గుంత దర్శనమిస్తుంది. అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో గోతులు నిండా వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఆ రహదారి గుండా రాకపోకలు సాగించే పాదచారులతో పాటు. ద్విచక్ర వాహనాల యజమానులు తమ ఇళ్లకు వెళ్ళలేని పరిస్థితి కనిపిస్తోంది. నీటి గుంతల్లో దోమలు స్వైర విహారం చేస్తుడడంతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు వ్యాధుల వ్యాపించే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో నివాస గృహాలు, అపార్ట్మెంట్లు ఎక్కువగా వెలుస్తున్నప్పటికీ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫీజుల రూపంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ సిసి రోడ్లను వేయించకపోవడమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే సిసి రోడ్లు వేయించేందుకు ప్రతిపాదన చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

ఎరువులు ఎప్పుడు సరఫరా చేస్తారు? : సిపిఐ

ప్రజాశక్తి -పార్వతీపురం టౌన్

జిల్లాలో రైతాంగానికి ఎరువులు ఎప్పుడు సరఫరా చేస్తారని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ప్రకృతి అనుకూలత వల్ల గిరిజన రైతులు పోడు వ్యవసాయం, వరి నాట్లు వేశారని, కానీ, ఇప్పటి వరకు గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు సరఫరా జరగక, అధిక డబ్బులు పెట్టి బయట వ్యాపారస్తుల దగ్గర ఎరువులు కొనుక్కోలేక రైతులు నానా అవస్థలుపడుతున్నారని అన్నారు. ఎరువులు ఇప్పటివరకు సరఫరా చేయకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ గిరిజనులు, గిరిజన రైతులపై ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి లేక నిర్లక్ష్య వైఖరి కనపడుతుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వాధికారులు స్పందించి రైతులకు వెంటనే ఎరువులు పంపిణీ చేసి వారిని ఆదుకొని రైతులపై, గిరిజనులపై ఉన్న మమకారాన్ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో గిరిజనులతో, రైతులతో కలుపుకొని పెద్ద పోరాటాలకు శ్రీకారం చుడతానని ప్రభుత్వానికి హెచ్చరించారు.

లభించని లక్ష్మి ఆచూకీ

ప్రజాశక్తి - భామిని

భామిని మండలంలోని లివరిలో శనివారం వంశధార నదిలో గల్లంతైన కుమ్మరి లక్ష్మీ ఆచూకీ కోసం గత నాలుగు రోజులుగా కొత్తూరు ఫైర్ సిబ్బంది, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది లివిరి నుంచి హిర మండలం గొట్టా బ్యారేజ్ వరకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఎప్పటిరీ లక్ష్మి ఆచూకీ లభించకపోవడంతో ఎస్డిఆర్ఒ బృందాలు మంగళవారం వెనుదిరిగాయి. వంశధార నది తీరప్రాంత గ్రామాల్లో బుధవారం లక్ష్మి ఆచూకీ కోసం దండోరా వేయించినట్లు, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే తమకు తెలపాలని తెలిపినట్లు తహశీల్దార్ శివన్నారాయణ తెలిపారు. గల్లంతైన మహిళ లక్ష్మి కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని బత్తిలి ఎస్ఐ అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మణి ప్రభాకర్ ఉన్నారు.

విద్యుత్ అలంకరణలతో వినాయక మండపాలు

ప్రజాశక్తి - వీరఘట్టం

బుధవారం నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవంలో భాగంగా మంగళవారం వీరఘట్టం మండల కేంద్రంతో పాటు. అన్ని గ్రామాల్లో వినాయక మండపాలు విద్యుత్తు అలంకరణలతో వెలుగులు వెదజల్లుతున్నాయి. గ్రామాల్లో యువత నువ్వా నేనా అంటూ పోటా పోటీగా రంగు రంగుల విద్యుత్తులతో వెలుగులు వెదజల్లడంతో పోటీ పడుతున్నారు. అలాగే భారీ విగ్రహాలను ప్రతిష్టిస్తున్నారు.

వినాయక చవితి సందర్భంగా వినాయకుని విగ్రహం వద్ద అలరించేందుకు సామాగ్రిని కొనుగోలు చేసేందుకు చుట్టుప్రక్కలున్న గ్రామస్తులు వీరఘట్టం చేరుకోవడంతో కొనుగోలుదారులతో ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది. ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు ఎస్సై జి కళాధర్ పర్యవేక్షించారు.

విద్యుత్ కాంతులతో విరజిల్లుతున్న వినాయక మండపం

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వీరఘట్టం

పాలకొండలో సెప్టెంబర్ 13,14 తేదీల్లో జరుగు సిఐటియు 11వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిర పిలుపునిచ్చారు. మంగళవారం వీరఘట్టంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నేటి వరకు ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఉపాధి రంగాలను మరింత దిగజార్చేలా నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, జిల్లాలోని సుగర్, జ్యూట్ ఫ్యాక్టరీలు మూత పడడం వల్ల కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని విమర్శించారు. కొత్త పరిశ్రమలు పెట్టి కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాల్సి ఉన్నా ఎలాంటి నిర్ణయాలు చేయలేదని అన్నారు..

మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడి తాము సాధించుకున్న హక్కుల సాధనకు జిల్లా మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం కార్యచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ సింహాచలం, ఎన్ ప్రసాద్ రావు, వై ప్రసాదరావు, పి ప్రసాద్, మజ్జిశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంలో రోడ్డుపై నిలిచిపోయిన వరదనీరు

ఇష్టారాజ్యంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ

బంకు యాజమాన్యం నిర్లక్ష్యంతో రోడ్డుపై వర్షపు నీరు

ప్రజాశక్తి -కొమరాడ

ఒకవైపు రోడ్డుపై ఏర్పడిన గోతులతో నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల తమ స్వార్థప్రయోజనాల వల్ల ఆర్అండ్‌బి రహదారి పూర్తిగా గోతులు ఏర్పడుతున్నాయి. కొమరాడ మండల కేంద్రం శివాలయం సమీపంలో పెట్రోల్ బంకు అంతరాష్ట్ర రహదారికి ఆనుకొని ఏర్పాటు చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు సొంత ప్రయోజనం కోసం ఆర్అండ్‌బి స్థలాన్ని కబ్జా చేసి రోడ్డుపై వరకు పెట్రోల్ బంకును ఏర్పాటు చేస్తున్నారు. పెట్రోల్ బంకు ఏర్పాటు చేసిన ప్రదేశం వద్ద ఆర్అండ్‌బి స్థలంపై పూర్తిగా కబ్జా చేసి ఎత్తుగా మన్ను పోయడంతో అంతరాష్ట్ర రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండిపోతుంది. రహదారిపై వర్షం నీరు నిల్వ ఉండడంతో గోతులు అవ్వడానికి ప్రధాన కారణంగా మారుతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు వెళ్లకుండా పెట్రోల్ బంకు యాజమాన్యం నిర్లక్ష్యంగా ఆర్అండ్ బి స్థలాన్ని కబ్జా చేసి ఇలా చేయడమే ప్రధాన కారణమని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్వతీపురం నుంచి కూనేరు వరకు ఉన్న అంతర్ రాష్ట్ర రహదారి అక్రమాలకు గురవుతున్న కనీసం రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించడం లేదు. దీంతో ఇష్టానుసారంగా రోడ్డుకు ఆనుకొని భవనాలు ఇతర ప్రైవేట్ కాంప్లెక్సు కట్టడంతో రహదారిపై వర్షపు నీరు ఉండిపోయి రోడ్డు మరమ్మతులకు గురవుతుంది. ఇదే పరిస్థితి మండల కేంద్రంలో ఉండడంతో అక్కడ రోడ్డు గోతులమయం కావడంతో పాటు వర్షపు నీరు వాహనాలు వచ్చే సమయంలో పక్కన నడిచి వెళ్తున్న వ్యక్తులపై పడిపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ఎంబి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల జీతాలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - సాలూరురూరల్

కార్మికులకు ప్రతినెలా జీతాలు చెల్లింపు చేసే విధానంలో ఎటువంటి అజాగ్రత్తలు చేయకుండా నష్టం జరగకుండా వారికి అనుకూలమైన బ్యాంకుల నుంచి జీతాలను తీసుకొనేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సాలూరు పట్టణంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాచలం, ఎన్‌వై నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల జీతాల చెల్లింపులు యాక్సిస్ బ్యాంకు ద్వారా చెల్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

అటువంటి ప్రయత్నాలు జరిగేటప్పుడు కార్మికుల అభిప్రాయాలు కూడా తెలుసుకొని కార్మికులకు ఇబ్బంది లేకుండా అక్రమంగా ఖాతాలను తెరుచుకునేలా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా యాక్సిస్ బ్యాంక్ బ్రాంచ్ లేని దగ్గర కార్మికులకు నేరుగానే జీతాలను చెల్లించాలన్నారు. కార్మికులు ఎక్కువగా చదువు లేనివారిని, వారికి ఎక్కడా తప్పులు జరగకుండా ఖాతాలను నిర్వహించి నెలనెలా సక్రమంగా జీతాలు అదేలా ప్రభుత్వం తగు ప్రయత్నాలు చేయాలని కోరారు. రాష్ట్రం మొత్తం మీద అందరికీ ఒకే బ్యాంకు కిందకు తేవడం సంతోషకరమైన విషయమని, దీన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత ప్రభుత్వాధికారులు తీసుకొని కార్మికులకు న్యాయం చేసేలా చూడాలని వారు కోరారు.

కేన్సర్ కారణాల నిగ్గు తేల్చాలి : సిపిఎం

ప్రజాశక్తి - కొమరాడ

మండలంలోని గంగ రేగువలస పంచాయతీలో కేన్సర్ వ్యాధికి కారణాలుతో పాటు పురుగుల మందుల ఫ్యాక్టరీ పైన ఉన్న ఆరోపణలు నెగ్గు తేల్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గంగరేగువలస సమీపంలో స్టార్ క్రాఫ్ట్ అగ్రో కెమికల్ ప్రైవేటు పురుగుల మందుల ఫ్యాక్టరీ గత కొన్నేళ్ల క్రితం ఏర్పాటైందని, ఇప్పుడు పరిమితికి మించి ఈ ఫ్యాక్టరీలో పురుగుల మందులు తయారయ్యే పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. పురుగులు మందు తయారుచేసిన వ్యర్థ పదార్థాలను సమీప చెరువులోకి వదిలే పరిస్థితి ఉందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సుమారు 15 మంది రైతుల పొలాల్లో నీరు కలుషితమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల విపరీతమైన దుర్వాసన వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే ఈ పంచాయతీ పరిధిలోని స్వామినాయుడు వలస, గంగిరేగివలసలో 13 మంది వరకు వివిధ రకాల కేన్సర్ వ్యాధితో చనిపోయే పరిస్థితి ఉందన్నారు. కావున కేన్సర్‌కు గల కారణాలు పూర్తిస్థాయిలో చేపట్టాలని, అలాగే పురుగుల మందు ఫ్యాక్టరీకి ఇచ్చిన అనుమతులు ఎంతవరకు ఉన్నాయి, ఎంతవరకు ఉపయోగించుకుంటున్నారన్నది అధికారులు తేల్చాలని అన్నారు. లేనిచో భవిష్యత్తులో గంగిరేగు వలస, కుమ్మరిగుంట, కంభవలస పంచాయతీ గ్రామాల రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక, గిరిజన సంఘాల నాయకులు రెడ్డి శివున్నాయుడు, వెంకయ్య ఉన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - సాలూరురూరల్

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై గత కొద్దిరోజుల నుంచి దుష్ప్రచారం నిర్వహిస్తున్న కొన్ని ఛానల్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల టిడిపి గిరిజన నాయకులు కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి అన్ని గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పనకు సుమారు రూ.1300 కోట్లు వెచ్చించి గిరిజన ప్రాంతాల్లో అభివద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మంత్రిపై కావాలనే వైసిపి నాయకులతో కలిసి కొన్ని ప్రసారమాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలను ప్రసారం చేస్తున్నారని అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకొనేలా ప్రభుత్వం కషి చేయాలని కోరారు. ఎసిబికి దొరికిన శిక్ష అనుభవిస్తున్న అధికారికి మంత్రికి ఎటువంటి సంబంధం ఉంటుందని, అవినీతి అధికారికి మంత్రి ఎలా వత్తాసు పలుకుతారని ప్రశ్నించారు. ఇటువంటి తప్పుడు కథనాలను మరోసారి ప్రచారం చేయకుండా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విలేకరుల సమావేశంలో మండల టిడిపి గిరిజన నాయకులు కోట లక్ష్మణ దొర, సురేష్, ఆనంద్, సర్పంచులు, ఎంపీటీసీలు, గిరిజనలు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో జిల్లా యంత్రాంగం విఫలం

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

యూరియా పంపిణీ లో జిల్లా యంత్రాంగం విఫలమైందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు వి.దాలినాయుడు, కోలా కిరణ్, తీళ్ల గౌరీ శంకరరావు బాలగుడబలో మంగళవారం పర్యటించి యూరియా ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు రైతు సేవా కేంద్రానికి వెళ్లి సచివాలయ అధికారులతో ఎరువులు విషయమై చర్చించారు. గ్రామంలోని రైతులు, అవసరమైన ఎరువులు, ఇంతవరకు పంపిణీ చేసిన యూరియా తదితర వాటిపై ఆరా తీశారు. గ్రామంలో వెయ్యి బస్తాలు అవసరం కాగా, ఇప్పటి వరకు రెండు విడతలుగా 526 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారన్నారు. అరకొరగా యూరియా అందడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. అనంతరం వారు పొలాల్లో పర్యటించి రైతుల వద్దకు వెళ్లి ఎరువులు కొరతపై ఆరా తీశారు. ఎరువులు పంపిణీలో ప్రభుత్వం విఫలమైందని, యూరియా లేక వరిచేలు ఎర్రబారుతున్నాయని రైతులు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. జిల్లాలో ఎరువులకు, యూరియాకు కొరత లేదని, పుష్కలంగా ఉన్నాయనిప్రకటనలు గుప్పిస్తున్న అధికారులు, పాలకులు రైతులను మభ్యపెడుతున్నారని అన్నారు. రైతులు ఎరువు కోసం ఏకరువు పెడుతుంటే పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని, పాలకులు, అధికారులు రైతుల గోడు పట్టనటుట వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. యూరియా కోసం రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. అయినా యూరియా దొరకకపోవడంతో పంట కోసం బెంగపెట్టుకుంటున్నారన్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారులు ప్రకటనలు పక్కన పెట్టి క్షేత్రస్థాయిలో పర్యటించి, యూరియా కొరత అంచనా వేసి, రైతులకు అవసరమైన యూరియా అత్యవసరంగా పుష్కలంగా సరఫరా చేయాలని కోరారు.

పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలో గ్రామస్థాయి అధికారులంతా పిల్లల రక్షణ, సంరక్షణ విషయంలో కమిటీ విధులు, బాధ్యతలు నిర్వర్తించాలని లైన్ డిపార్ట్మెంట్‌లో ఉన్నటువంటి అధికారులంతా సమన్వయంతో పిల్లల పరిరక్షించాలని సిడిపిఒ బి.సింహాచలమమ్మ అన్నారు. ఐసిడిఎస్ సీతంపేట ప్రాజెక్టు పరిధిలో గల జామితోటలో మంగళవారం మండల స్థాయి పిల్లల పరిరక్షణ సంక్షేమ కమిటీ శిక్షణ నిర్వహించారు. తొలుత బాలల సంరక్షణ జిల్లా అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ స్థాయిలో పిల్లల రక్షణ, సంక్షేమ కమిటీలన్నీ సక్రమంగా బాధ్యతలు, విధులు నిర్వహించాలని కమిటీ సభ్యులంతా సమన్వయంతో పిల్లలు రక్షణకు పాటుపడాలని అన్నారు. అలాగే బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. కమిటీ సభ్యులు పి.శ్రీధర్ మాట్లాడుతూ బాలబాలికులకు గ్రామస్థాయిలో ఫోక్సో చట్టం గురించి అవగాహనా సదస్సు ఏర్పాటు చేయాలని, అదే విధంగా లైంగిక దాడులు జరిగితే ఎలాంటి వ్యక్తి అయినా శిక్షా అర్హుడవుతాడన్నారు. 0 నుంచి 18 సంవత్సరాల్లోపు వయసు గల పిల్లలందరికీ ఫోక్సో చట్టం వర్తిస్తుందని, ఈ చట్టం పటిష్టంగా ఉంటుందని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యుల విధులు, బాధ్యతలు గురించి శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాలు మండలంలో గల గ్రామ సర్పంచులు, వీఆర్వోలు, సెక్రటరీలు, సచివాలయం మహిళా సంరక్షణ అధికారులు, ఎఎన్ఎం, విఒలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఔట్ ఇచ్ వర్కర్ హరికృష్ణ, అపహెల్డ్ ఓల్డ్ సంస్థ- ఓమ్యూనిటీ సోషల్ వర్కర్- తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న సిడిపిఒ సింహాచలమమ్మ

పలుచోట్ల మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ప్రజాశక్తి - సాలూరురూరల్

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం ఉచితంగా పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

సీతానగరం : మండల కేంద్రంలో ఎల్.వి.ఆర్ సేవా సంస్థ ద్వారా పెదబోగీల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కంకణపల్లి అరవింద్ ఆధ్వర్యంలో గుడివాడ పీఠాధిపతి స్వామి స్త్రైర్యానంద సరస్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు సాల హరిబాబు, రౌతు వేణుగోపాలనాయుడు, పెంట సత్యంనాయుడు, చెలికాని గోపాలకష్ణ, బుడితి శ్రీను, ఇచ్ఛాడ రాంబాబు, కొల్లి సురేష్, మాజీ ఎంపిటిసి సబ్బన శ్రీను, అన్నం నాయుడు, విశ్వేశ్వరరావు, జొన్నాడ తెరేజమ్మ, 9వార్డు సభ్యులు నడితోక సతీష్‌తో పాటు కార్యకర్తలు, పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న అరవింద్, స్త్రైర్యానందసరస్వతి

బక్కుపేట ప్రాథమిక పాఠశాల...

మండలంలో బక్కుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక ప్రతిమలకు బదులు మట్టి ప్రతిమలను పూజిద్దాం కాలుష్యాన్ని నివారించుదాం అన్న నినాదంతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు గౌరీశ్వరరావు, కృష్ణదాసు, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీరఘట్టం: రంగు బొమ్మలు వద్దు మట్టి బొమ్మలు ముద్దు, ప్రకృతిని కాపాడుదాం మట్టి వినాయకుని ఆరాదిద్దామంటూ మండలంలోని నీలానగరంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలవలస లీలప్రసాద్, ఎస్సై జి కళాధర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, జి రవి ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

వరి నారుకు అగ్గి తెగులు

ప్రజాశక్తి - పాచిపెంట

చిరుజల్లులు, మబ్బు వాతావరణం ఎక్కువగా ఉన్నప్పుడు, ఎక్కువగా యూరియా వేసినప్పుడు అగ్గి తెగులు ఆశిస్తుందని మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని పి.కోనవలసలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి నారుమళ్లను పరిశీలించారు. ఆర్జిఎల్ వరి రకంలో అగ్గి తెగులు ఆశించిందని అలాగే కాండం తొలుచు పురుగు కూడా ఆశించిందని తెలిపారు. తెగుళ్లకు వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు యూరియా ఎక్కువ వేయకూడదన్నారు. అగ్గి తెగులు ఆకులపై కన్ను ఆకారపు మచ్చలను ఏర్పరుస్తుందని, దీని నివారణకు సాఫ్ లేదా ట్రై సైకలాజోల్ లేదా అజాక్సిస్ట్రోబిన్ ఒక లీటర్ అన్నిటికి ఒక మిల్లీమీటర్ ముందును కలిపి మందులో ఒకదాన్ని పిచికారీ చేసుకోవాలని లేదా సూడోమోనాస్ మందును చేను బాగా తడిచేటట్టు పిచికారీ చేసుకోవడం ద్వారా అగ్గి తెగులును నివారించుకోవచ్చు అని తెలిపారు. కాండం తులుచు పురుగు నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 7 కిలోలు లేదా పౌడర్ లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ సిఆర్‌పి విజయ్ విఎఎ లావణ్య పాల్గొన్నారు.

అంటిపేటలో పొలం పిలుస్తుంది

సీతానగరం : మండలంలో అంటిపేటలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్.అవినాష్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా వరి గట్ల మీద కందులు వేసుకోవడం వల్ల ఎద పంటగా ఉపయోగపడి చీడ పీడలను అదుపులో ఉంచి అదనపు దిగుబడి పొందొచ్చని రైతులకు తెలిపారు. అలాగే నానో యూరియ ఎకరానికి 500 మిల్లీలీటర్లు పురుగు మందుల తో కలిపి పిచికారి చేసుకుంటే ఒక యూరియా బస్తా వాడడం వలన కలిగే ప్రయోజనాలతో సమానమని తెలిపారు. కావున రైతులంతా ఈ విధానాన్ని పాటించి నేల ఆరోగ్యాన్ని అలాగే రైతులకు పంట పై అయ్యే ఖర్చు ను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒలు జగదీష్, లక్ష్మణ్, రైతులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వరినాట్లును పరిశీలిస్తున్న ఎఒ తిరుపతినాయుడు

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

వీరఘట్టం : ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఎపిసిఎన్ఎఫ్ రీజనల్ టెక్నికల్ బృందం సమన్వయకర్త దేవుళ్ల రైతులకు సూచించారు. మండలంలో గంగంపేటలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పీఎండీఎస్ విధానం ద్వారా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పొలంలో నవధాన్యాలు పంటను కలియు దున్ని అందులో 50 సెంట్లు నాటు వరి రకమైన మైసూరు మల్లికను లైన్ షోయింగ్ విధానం ద్వారా నాటినట్టు తెలిపారు. అంతేకాకుండా అదే మైసూరు మల్లిక విత్తనంతో ఇంకో 50 సెంటుల్లో హలో డ్రమ్ సీడర్‌తో వరి నాట్లు వేసే పద్ధతిలో రైతులకు అవగాహన కల్పించారు. లైన్స్ షోయింగ్ ద్వారా విత్తిన పొలాల్లో బహుళ పంటలు మినుములు, పెసర, ఉలవలు వేసుకోవచ్చు రైతులకు అవగాహన కల్పించారు. గట్లపై కూడా కందులు వేసుకునేందుకు

పలుచోట్ల పొలం పిలుస్తోంది

ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.హేమ సుందర్, సి.ప్రకాష్, జిల్లా డిపిఎం ఎం శ్రావణ్ కుమార్, స్థానిక ఎఒ జె.సౌజన్య, ఎఇఒ రాజేష్, ఎపిసి ఎన్ ఎఫ్ మండల యాంకర్ ఎం సింహాచలం, సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

వరిచేలను పరిశీలిస్తున్న కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

వరి పొలాలను సందర్శించిన కెవికె బృందం

ప్రజాశక్తి - కురుపాం

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సభ్యులు డాక్టర్ ఎం.అనంత విహారి, డాక్టర్ ఎస్. స్రవంతి మండలంలోని కొండలేవిడిలో రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పొలంలో సాగు చేస్తున్న వరి రకం ఎన్ ఎల్ ఆర్ 3648 చిరు సంచుల ప్రదర్శన పర్యవేక్షించారు. బయోమెట్రిక్ గణంకాలు సేకరించి రైతులకు వరి దుబ్బులకు తెగుళ్ల పురుగు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఒకవేళ పురుగు చేరితే నివారణా చర్యలకు వాడాల్సిన మందుల గూర్చి వివరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.